క్లుప్తంగా

క్రీస్తు బోధనలు అనుసరణీయం


మాట్లాడుతున్నరెవరెండ్ డాక్టర్ జోసఫ్ కిషోర్

కర్నూలు (టౌన్): ఏసు క్రీస్తు బోధనలు అనుసరణీయమని అంతర్జాతీయ బైబిల్ ప్రబోధకులు రెవరెండ్ డాక్టర్ జోసఫ్ కిషోర్ అన్నారు. ఆదివారం స్థానిక స్టాంటన్ స్మారక బాప్టిస్టు సంఘం ఫస్ట్ సర్వీస్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ ప్రతి క్రైస్తవుడు శాంతి మార్గంలో నడవాలన్నారు. పశ్చాతాపం, క్షమాపణ, నూతన మార్పులను అనుదినం పాటించాలన్నారు. కార్యక్రమంలో సంఘ కాపరి రెవరెండ్ కె. విక్టర్ ఇమ్మానియేలు, కమిటీ సభ్యులు దేవరాజు, జాన్సన్, జాన్ సుందర్, జాన్, అరవింద్ హనోకు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడండి


సమావేశంలో మాట్లాడుతున్న గఫూర్

కర్నూలు(రూరల్): ప్రజా సమస్యలపై పోరాటాలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ పిలుపునిచ్చారు. ఆదివారం కేకే భవన్‌లో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పార్టీ కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలపై పోరాడాలన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామకృష్ణ, సాయిబాబా, నరసింహులు, జయలక్ష్మీ,సుధాకర్, మోహన్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

అరెస్టుపై నిరసన

కర్నూలు(సెంట్రల్) : ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో రెజ్లర్లకు మద్దతుగా నిలిచిన సామాజిక కార్యకర్తలు సాక్షి మాలిక్, వినేష్, ఫోగట్, బజరంగ్ పూనియాలను అరెస్టు చేయడం అన్యాయమని, వారిని వెంటనే విడుదల చేయాలని ఏఐఎంఎస్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి తేజోవతి, ఏఐడీఎస్‌ఓ రాష్ట్ర కార్యదర్శి వి.హరీష్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం పాతబస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఏఐడీఎస్‌ఓ, ఏఐఎంఎస్‌ఎస్, ఏఐకేకే ఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్ సింగ్‌ను అరెస్టు చేసే వరకు తమ పోరాటాన్ని ఆపమన్నారు. కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

రుతుక్రమం సహజ ప్రక్రియ


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మెప్మా స్పెషలిస్టు ప్రమీలమ్మ

కర్నూలు (టౌన్): ప్రతి మహిళ జీవితంలో రుతుక్రమం సహజ ప్రక్రియ అని మెప్మా స్పెషలిస్ట్ ప్రమీలమ్మ అన్నారు. ఆదివారం స్థానిక నగరపాలకలోని మున్సిపల్ హాలులో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మహిళలు బహిస్టు సమయంలో ఎలాంటి ఆందోళనకు గురి కారాదన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తప్పకుండా పాటించాలన్నారు. ఏదైనా సమస్య వస్తే సంబంధిత వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం జయవర్ధనే, టీఎంసీ సుధాకర్, సీఓలు, టీఎల్ఎఫ్‌లు, ఆర్‌పీలు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు ఎన్టీఆర్


ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

కర్నూలు కల్చరల్/న్యూసిటీ: సినీ, రాజకీయ రంగాల్లో తన కంటూ ఒక ప్రత్యేక స్థానం సృష్టించుకున్న నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) చిరస్మరణీయుడని పారిశ్రామికవేత్త, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీవీ రెడ్డి అన్నారు. ఆదివారం సీ క్యాంప్ టీజీవీ కళాక్షేత్రంలో ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాలు జరిగాయి. ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య రచించిన 'తెలుగు భోజుడు' మూడవ ముద్రణ గ్రంథాన్ని ఆవిష్కరించారు. రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య, మంత్రాలయం రాఘవేంద్ర మఠం ఏఓ మాధవ శెట్టి, కళాక్షేత్రం సభ్యులు మహమ్మద్ మియ్యా, ఇనాయతుల్లా, శ్రీనివాసరెడ్డి, హనుమంత రావు చౌదరి పాల్గొన్నారు.

- సినీరంగంలో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేసుకున్నారని టీడీపీ కర్నూలు నగర అధ్యక్షుడు గున్నా మార్క్, టీడీపీ తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షుడు ఎస్.అబ్బాస్ తెలిపారు. ఆదివారం స్థానిక ఆ పార్టీ కార్యాలయ ఆవరణలో రామారావు శత జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఆర్.బాబురావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వలంటీర్ల సేవలు అమోఘం

- ప్రభుత్వానికి, ప్రజలకు వారు వారధులు
- వలంటీర్ల సత్కార కార్యక్రమంలో మేయర్, పాణ్యం ఎమ్మెల్యే
- ఇద్దరికి సేవారత్న, 734 మందికి సేవామిత్ర అవార్డుల ప్రదానం


పురస్కారాలు అందుకున్న వలంటీర్లతో మేయర్ బీవై రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని

కర్నూలు (టౌన్): ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల దరికి చేర్చడంలో వలంటీర్ల సేవలు అమోఘమని కర్నూలు నగర మేయర్ బీవై రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక స్టేట్‌బ్యాంకు కాలనీలోని నూతన మున్సిపల్ కౌన్సిల్ హాలులో వలంటీర్లకు వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నెలకొల్పిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ వ్యవస్థ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తోందన్నారు. ప్రతినెలా 1 వ తేదీ తెల్లవారు జామునే వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు అందుతున్నాయంటే వలంటీర్ల వల్లే అన్నారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి తీసుకొచ్చిన వలంటీర్ వ్యవస్థ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, సేవలను సకాలంలో లబ్ధిదారుల ఇంటికి చేర వేయడంతో వారి పాత్ర ఎనలేనిదన్నారు. కేవలం గౌరవ వేతనం తీసుకుని ప్రజలకు సేవలు అందిస్తుండటం అభినందనీయమన్నారు. అనంతరం కల్లూరు అర్బన్ పరిధిలోని 48 వ సచివాలయాల వలంటీర్లలో ఇద్దరికి సేవారత్న, 734 మందికి సేవామిత్ర అవార్డులతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుకా, స్టాండింగ్ కమిటీ సభ్యులు వైజ అరుణ, సాన శ్రీనివాసులు, అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ రమాదేవి, మేనేజర్ చిన్నరాముడు, వైఎస్ఆర్ సీపీ మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జ్ గాజుల శ్వేతారెడ్డి, కార్పొరేటర్లు నాగ లక్ష్మీరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, పల్లె శారద, సంగాల సుదర్శన్ రెడ్డి, నారాయణ రెడ్డి, మిద్దె చిట్టెమ్మ, చిన్న నరసింహులు, వై.వెంకటేశ్వర్లు, మెప్మా టీపీఓ వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

కరెంట్ సమస్య ఉందా.. కాల్ చేయండి



కర్నూలు(రాజ్‌విహార్): విద్యుత్ సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ శాఖ చర్యలు తీసుకుంటోంది. ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే ఫోన్ చేయాలని ఆ శాఖ కర్నూలు ఆపరేషన్స్ ఎస్ఈ ఎం. ఉమాపతి వినియోగదారులను కోరారు. కర్నూలులోని సెక్షన్ల, కాలనీల వారీగా ఫ్యూజ్ ఆఫ్ కాల్, ఏఈల సెల్ నంబర్ల వివరాలను ఆయన వెల్లడించారు.

- **పవర్ హౌస్ సెక్షన్**
నరసింహారెడ్డి నగర్, ధర్మపేట, శ్రీనివాస నగర్, నెహ్రూ నగర్, ప్రకాష్ నగర్, రోజా వీధి, నరసింహరావు పేట, కొత్తపేట, గౌలిగేరి, సాయిబాబా సంజీవయ్య నగర్, ఎల్‌బీఎస్ నగర్, చిదంబరరావు వీధి, కురువ వీధి, కింగ్ మార్కెట్, ఖండేరి, మాధవ వీధి, ఫోర్ట్ ఏరియా, ఖల్లా తదితర ప్రాంతాల వినియోగదారులు ఫ్యూజ్ ఆఫ్ కాల్ నంబర్ 08518 221919, ఏఈ సెల్ 94408 13358 నంబర్లకు ఫిర్యాదు చేయాలి.

- **సెంట్రల్ సెక్షన్**
బాపూజీ నగర్, కిడ్స్ వరల్డ్, వడ్డెగేరి, హెడ్ పోస్ట్ ఆఫీస్, ఖడక్‌పురా, ఉస్మానియా కళాశాల, బుధవారపేట, చానక్యపురి కాలనీ, లక్ష్మీ గార్డెన్స్, స్వామిరెడ్డి నగర్, భాగ్యనగర్, అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, ఈశ్వర్ నగర్, విద్యా నగర్, బంగారు పేట, కలెక్టరేట్, సెంట్రల్ ప్లాజా, ప్రభుత్వాసుపత్రి తదితర ప్రాంతాల వినియోగదారులు ఫ్యూజ్ ఆఫ్ కాల్ నంబర్ 08518 221918, ఏఈ సెల్ 94408 13361 నంబర్లకు ఫిర్యాదు చేయాలి.

- **బళ్లారీ రోడ్డు సెక్షన్**
సీతారాం నగర్, ఇందిరాగాంధీ నగర్, కొత్త ఈద్గాహ్ ఏరియా, కొత్త బస్టాండ్ ప్రాంతం, ఎస్ఏపీ క్యాంప్, విష్ణు టౌన్ షిప్, ప్రియా హోమ్స్, బాబా బృందావన్ నగర్, నిర్మల్ నగర్, గీతా నగర్, మల్లారెడ్డి గార్డెన్స్, రేడియో స్టేషన్ ప్రాంతం, వీకర్ సెక్షన్ కాలనీ, ఎన్‌టీఆర్ నగర్, లెప్రసీ కాలనీ, ఉల్చాల రోడ్డు తదితర ప్రాంతాల వినియోగదారులు ఫ్యూజ్ ఆఫ్ కాల్ నంబర్ 08518 257064, ఏఈ సెల్ 94408 13362 నంబర్లకు ఫిర్యాదు చేయాలి.

- **సంతోష్ నగర్ సెక్షన్**
అశోక్ నగర్, మమతా నగర్, శ్రీ కృష్ణ కాలనీ, వెంకటరమణ కాలనీ, రామలింగేశ్వర నగర్, లేబర్ కాలనీ, సంతోష్ నగర్, స్టాంటన్‌పురం, బాలాజీ నగర్, గీతా ముఖర్జీ నగర్ తదితర ప్రాంతాల వినియోగదారులు ఫ్యూజ్ ఆఫ్ కాల్ నంబర్ 08518 250577, ఏఈ సెల్ 94910 67586 నంబర్లకు ఫిర్యాదు చేయాలి. పైన ఉన్న నాలుగు సెక్షన్ల సిబ్బంది, ఏఈలు స్పందించని పక్షంలో సబ్ డివిజన్ డీఈఈ సెల్ 94408 13332 నంబర్ ఫిర్యాదు చేయవచ్చు.

- **సీ క్యాంప్ సెక్షన్**
బిర్లా గడ్డ హౌస్, ఎండోమెంట్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, కమల నగర్, టెలికాం నగర్, లెక్చరర్స్ కాలనీ, ఎఫ్‌సీఐ కాలనీ, సోమప్ప కాలనీ, పార్థసారధి నగర్, బీ.క్యాంప్, అరోరా నగర్, డాక్టర్స్ కాలనీ, శేషాద్రి నగర్, మారుతీ నగర్, కళావతి నగర్, నంద్యాల చెక్‌పోస్టు సెంటర్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ కాలనీ, గణేష్ నగర్, గౌతమీ నగర్, గాయత్రీ ఎస్టేట్, ఠాగూర్ నగర్, మద్దూర్ నగర్, శ్రీరాం నగర్, లక్ష్మీ నగర్, సి.క్యాంప్, మారుతీ మెగా సిటీ నంద్యాల రోడ్డు, పోస్టల్ కాలనీ, బద్రీనాథ్ నగర్, రెవెన్యూ కాలనీ, సోమిశెట్టి నగర్ తదితర ప్రాంతాల వినియోగదారులు ఫ్యూజ్ ఆఫ్ కాల్ నంబర్ 08518 229862, ఏఈ సెల్ 94408 13360 నంబర్లకు ఫిర్యాదు చేయాలి.

- **ఓల్డ్ టౌన్ సెక్షన్**
ఫస్ట్ స్ట్రీట్ మెయిన్ రోడ్డు, రెండో వీధి, మూడో విధి, బట్టల బజార్, కవాడి వీధి, రసూల్ బజార్, బండిమెట్ట, పప్పుల బజార్, కుమ్మరి వీధి, మించిన్ బజార్, 68వ వీధి, జొహరాపురం, చిత్తారి వీధి, గడ్డ వీధి, గని గల్లీ తదితర ప్రాంతాల వినియోగదారులు ఫ్యూజ్ ఆఫ్ కాల్ నంబర్ 08518 240276, ఏఈ సెల్ 94408 13359 నంబర్లకు ఫిర్యాదు చేయాలి.

- **కల్లూరు ఎస్టేట్ సెక్షన్**
కల్లూరు, ముజఫర్ నగర్, కల్లూరు ఎస్టేట్, అబ్బాస్ నగర్, కృష్ణా నగర్, శరీన్ నగర్, శరీఫ్ నగర్, ఆదిత్యా నగర్, రామచంద్రా నగర్, విఠల్ నగర్, శారదా నగర్, ఉమా మహేశ్వరి నగర్, పార్వతి నగర్, రాఘవేంద్ర నగర్, చెన్నమ్మ సర్కిల్, కృష్ణ భవన్ తదితర ప్రాంతాల వినియోగదారులు ఫ్యూజ్ ఆఫ్ కాల్ నంబర్ 94407 97332, ఏఈ సెల్ 94408 16228 నంబర్లకు ఫిర్యాదు చేయాలి. పైన ఉన్న మూడు సెక్షన్ల సిబ్బంది, ఏఈలు స్పందించని పక్షంలో సబ్ డివిజన్ డీఈఈ సెల్ 94910 67203 నంబర్ ఫిర్యాదు చేయవచ్చు. అలాగే కర్నూలు మండలంలోగా గ్రామస్తులు ఏఈ సెల్ 94408 13367, కల్లూరు మండల గ్రామస్తులు ఏఈ సెల్ 94408 13363, డీఈఈ సెల్ 94408 13334 నంబర్లకు ఫిర్యాదు చేయాలని ఎస్ఈ ఉమాపతి సూచించారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

- జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.అమర్నాథ్ రెడ్డి



రక్త దానం చేస్తున్న పీడీ అమర్నాథ్‌రెడ్డి

కర్నూలు కల్చరల్: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం వీఆర్ కాలనీలో మానవతా సంస్థ సభ్యుల సమావేశం జరిగింది. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంస్థ కర్నూలు యూనిట్ పలు సేవా కార్యక్రమాలు నిస్వార్థంగా చేయడం అభినందనీయమన్నారు. జగన్నాథగట్టుపై వచ్చే వర్షాకాలంలో సుమారు 7000 మొక్కలు నాటేందుకు ముందుకు రావడం మంచి పరిణామన్నారు. ప్రముఖ హోమియోపతి వైద్యుడు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మానవతా సంస్థ చేస్తున్న సేవ స్ఫూర్తి దాయకంగా ఉందన్నారు. ఉచిత ఫ్రీజర్ బాక్స్, వైకుంఠ రథం, రక్తదానం శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం బ్లడ్ అండ్ ఐ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. డ్వామా పీడీ ఈ శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. సంస్థ జిల్లా కన్వీనర్ మనోహర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మానవతా సంస్థ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పాటిల్ హనుమంతరెడ్డి, బ్లడ్ అండ్ ఐ డొనేషన్ కమిటీ చైర్మన్ వెంకట్‌రాజు, వైస్ చైర్మన్ శోభన్‌బాబు, సభ్యులు మిజ్ మిల్, మీనాక్షిరెడ్డి, ప్రభాకర్, ఈశ్వర్‌రెడ్డి, హరికిషన్, రాజసింహారెడ్డి, రత్నాకర్‌రెడ్డి, శశిధర్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తపాలా రంగాన్ని కాపాడుకుందాం

కర్నూలు(రూరల్) : ప్రైవేట్ పరం కాకుండా తపాలా రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఏ గఫూర్ అన్నారు. ఆదివారం నగరంలోని బీఏఎస్ కల్యాణ మండపంలో తపాలా ఉద్యోగుల రాష్ట్ర ద్వైవార్షిక మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఏ గఫూర్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగాలను ఆదానీ, అంబానీలకు కట్టబెడుతుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వం భవిష్యత్తులో తపాలా రంగాన్ని ప్రైవేట్ పరం చేసే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఈశ్వరయ్య, గిరిబాబు, శమంతకరవి, లక్ష్మీకాంత్, కాంతారెడ్డి, మల్లికార్జున పాల్గొన్నారు.

దేవాలయ ఆస్తులు స్వాధీనం చేసుకోవాలి

కర్నూలు (న్యూసిటీ) : కోర్టు ఉత్తర్వుల మేరకు కోట ఆంజనేయస్వామి దేవాలయానికి చెందిన ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి కర్నూలు నగర కన్వీనర్ ప్రతాప్ డిమాండ్ చేశారు. ఆదివారం వినాయక ఘాట్ సమావేశ భవనంలో ఆయన మాట్లాడుతూ దేవదాయ శాఖకు చెందిన ఆస్తులపై అన్యమతస్తుల జోక్యం చేసుకుని హిందూవుల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. స్థలాలను ఆక్రమించుకున్న వారికి వత్తాసు పలకడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి నాయకులు గోవిందరాజులు, మలతి పాల్గొన్నారు.

పదోన్నతులు మాన్యువల్‌గా చేయాలి

కర్నూలు సిటీ: ఉపాధ్యాయుల పదోన్నతులను మాన్యువల్‌గా చేయాలని, బదిలీల కోసం జారీ చేసిన జీఓలో అసంబద్ధమైన వాటిని మార్పులు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆదివారం డీఈఓ ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు హృదయరాజు, ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, ఆప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రావు పాల్గొని ప్రసంగించారు. బదిలీలు చేసిన తరువాతే పదోన్నతులు ఇవ్వాలన్నారు. అనంతరం డీఈఓ రంగారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.గోకారి, జనార్దన్, ఇస్మాయిల్, రంగన్న, రఘు, తిమ్మప్ప, మాధవస్వామి, రత్నం ఏసేపు, మరియానందం ప్రసంగించారు.

పట్టుదలతో చదివితే లక్ష్య సాధన

కోల్స్ కాలేజీ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మదనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి


నాటి అధ్యాపకులతో కలిసి పూర్వ విద్యార్థులు

కర్నూలు (సిటీ): పట్టుదలతో చదివితే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సులువుగా చేరుకోవచ్చని మదనపల్లి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి డి. వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. కోల్స్ కాలేజీ 1988–1990 బ్యాచ్ ఆర్ట్స్ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. నగరంలోని స్థానిక శ్రీలక్ష్మి కల్యాణమండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జడ్జి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తమకు కాలేజీలో విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పించడంతో నేడు మంచి స్థానాల్లో ఉన్నామన్నారు. అయితే, ఇందుకు కారణమైన గురువులను ఎప్పటికీ మరువకూడదన్నారు. కోల్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి మాట్లాడుతూ కాలేజీకి ఎంతో చరిత్ర ఉందన్నారు. ఇక్కడ చదివిన వారు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారన్నారు. ఇటీవలే కాలేజీకి ప్రతిభ అవార్డు కూడా వచ్చినట్లు చెప్పారు. అనంతరం అధ్యాపకులు మోజెస్, పాల్ అగస్టీన్, సీనియర్ జర్నలిస్ట్ సాయికుమార్ మాట్లాడారు.అంతకు ముందు పూర్వ విద్యార్థులంతా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ కాలేజీ తీపి గుర్తులను నెమరువేసుకున్నారు. నాడు విద్యను బోధించిన గురువులను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటేష్ గౌడ్, ఎస్వీ మాదన్న, చంద్రశేఖర్, సుబ్బరాయుడు, ఎస్డీఎస్ రాజు, హరిప్రసాద్, రామ్మోహన్‌రెడ్డి, బాల రమేష్, దేవనకొండ రంగన్న, రత్నకుమారి, స్వర్ణకుమారి, వాసంతి, శ్యామల, సుమతి తదితరులు పాల్గొన్నారు.

రైతుకు సర్కారు భరోసా

- సాగుకు పెట్టుబడి సాయం
- జూన్ 1న రైతుల ఖాతాల్లో జమకానున్న నగదు


పొలాన్ని ఖరీఫ్ సాగుకు సిద్ధం చేస్తున్న రైతన్న

కర్నూలు వ్యవసాయ సబ్ డివిజన్

మండలం	అర్హులైన రైతులు	నగదు రూ.లలో
కర్నూలు	9,611	5,28,60,000
కోడుమూరు	9,798	5,38,89,000
గూడూరు	5,744	3,15,92,000
సి.బెళగల్	10,645	5,85,47,500
కల్లూరు	11,107	6,10,88,500
ఓర్వకల్లు	9,835	5,40,92,500
మొత్తం	5,6740	31,20,70,000

కల్లూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయం పండుగలా మారింది. రైతులకు విత్తు నుంచి పంట దిగుబడులు విక్రయించుకునే వరకు అన్ని రకాలుగా సర్కారు సహాయ, సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తోంది. వివిధ పథకాల ద్వారా రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే పంటలు సాగు పెట్టుబడికి ఇబ్బందులు పడకుండా ఖరీఫ్, రబీ సీజన్ ప్రారంభానికి ముందే వైఎస్సార్ రైతు భరోసా పథకం, పీఎం కిసాన్ ద్వారా సహాయం అందజేస్తున్నారు. ప్రస్తుతం ఐదవ ఏడాది మొదటి విడత కింద రూ. 5,500ను జూన్ 1వ తేదీన సీఎం బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయనుండటంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏడాదికి రూ.13,500 ఆర్థిక సాయం

వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ పథకం ద్వారా ఏడాదిలో మూడు విడతలుగా రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తోంది. మొదటి విడత మే/జూన్ నెలలో ఖరీఫ్ పంట వేసే ముందు రూ.7,500, రెండో విడత అక్టోబర్ నెలలో ఖరీఫ్ కోత సమయం/ రబీ అవసరాల కోసం రూ. 4,000, మూడవ విడత పంట ఇంటికి వచ్చే సమయాన జనవరి/ఫిబ్రవరి నెలలో రూ. 2,000 మొత్తంగా ఏడాదికి రూ. 13,500 ఆర్థిక సహాయం అందిస్తుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇప్పటి వరకు నాలుగు సంవత్సరాలుగా రైతన్నలకు పెట్టుబడి కింద ఆర్థిక సహాయం అందించింది. 2023–2024 ఆర్థిక సంవత్సరం ఐదో ఏడాది మొదటి విడత కింద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జూన్ 1న పత్తికొండలో బటన్ నొక్కి నేరుగా నగదును రైతుల ఖాతాలో జమ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

కర్నూలు వ్యవసాయ సబ్ డివిజన్‌లో 56,740 మంది లబ్ధిదారులు

కర్నూలు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని కర్నూలు, కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లోని 56,740 మంది రైతులకు వైఎస్సార్ రైతు భరోసా ఐదో విడత నిధులు జమకానున్నాయి.

మొదటి విడతగా రూ. 5,500

గత ప్రభుత్వాలు రైతులకు ఏ మాత్రం పట్టించుకోలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రైతులు పంట సాగు చేయడానికి ఇబ్బందులు పడకుడనే ఉద్దేశంతో వైఎస్సార్ రైతు భరోసా – పీఎం కిసాన్ పథకం కింద ఏడాదికి రూ. 13,500 సాయం అందిస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో పొలం సేద్యం చేయడానికి, విత్తనాలు, ఎరువులకు మొదటి విడత కింద రూ. 5,500 రైతుల ఖాతాలో జమ చేయనున్నారు.

పంటల సాగుకు ఉపయోగకరం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులు సాగులో పెట్టుబడికి ఇబ్బందులు పడకుండా రైతు భరోసా, పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సాయం చేయడం చాలా సంతోషంగా ఉంది. ప్రతి సంవత్సరం రూ.13,500 పెట్టుబడి సాయంగా అందిస్తూ రైతుల అభివృద్ధికి తోడ్పాటుకు, ముందస్తుగా పొలాలను ఖరీఫ్ పంటల సాగుకు సిద్ధం చేసుకోవడానికి, ఎరువులకు, మందులకు ఉపయోగపడుతున్నాయి. – కోటకొండ కృపన్న, నన్నూరు, ఓర్వకల్లు

ఏటా సాయం చేస్తున్నారు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ప్రజా సంకల్ప పాదయాత్రలో రైతుల కష్టాలు చూశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఏటీ మాకు రూ.13,500 సాయం అందజేస్తున్నారు. గతంలో పంట పెట్టుబడికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడా పరిస్థితి లేదు. – రైతు ప్రతాపరెడ్డి, ఉప్పలపాడు

అవీ-ఇవీ

బిల్లుల వసూలుపై దృష్టి పెట్టండి

కర్నూలు(రాజ్‌విహార్): విద్యుత్ బిల్లుల వసూలులో వంద శాతం లక్ష్యం చేరాలని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కర్నూలు రూరల్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వై. సుబ్బన్న సూచించారు. ఆదివారం ఆయన కింది స్థాయి సిబ్బందితో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లులు జారీ చేసి ప్రతి ఒక్కరికీ డిమాండ్ నోటీసులిచ్చినట్లు వెల్లడించారు. నిర్ణీత గడువులోపు బిల్లులు వసూలైతేనే సంస్థ పురోగతికి దోహదపడుతుందని చెప్పారు. దీనిపై నిర్లక్ష్యం వహించకుండా లైన్‌మెన్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, ముఖ్యంగా జూనియర్ లైన్‌మెన్లు ఒక్కో కనెక్షన్ వారీగా చెల్లింపు, బకాయి వివరాలు తీసుకొని ప్రతి ఇంటికి, వ్యాపార సంస్థల వద్దకు వెళ్లి బిల్లులు రాబట్టాలని సూచించారు.

డోర్ డెలివరీ పక్కాగా చేయాలి

కర్నూలు(రాజ్‌విహార్): కార్గో ద్వారా నమోదు చేసిన డోర్ డెలివరీలను పక్కాగా చేయాలని కర్నూలు–2 డిపో మేనేజరు సర్దార్ హుసేన్ సూచించారు. ఆదివారం ఆయన సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్గో, పార్శిల్స్ సేవలను విస్తృతం చేయాలని సూచించారు. పార్శిల్స్ బుకింగ్ కోసం వచ్చిన వాణిజ్య, వ్యాపారస్తులకు ఇబ్బంది లేకుండా సేవలందించి మన్ననలు పొందాలని చెప్పారు.

కవితల పోటీలు

కర్నూలు కల్చరల్: గణేష్ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో అమ్మనాన్నలపై కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు సత్యనారాయణ గుప్త తెలిపారు. 18 నుంచి 25 ఏళ్లలోపు వారు 25 లైన్లకు మించకుండా కవితను 9440228999 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపాలని ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించారు.

ఇస్కాన్‌లో రెండో విడత సమ్మర్ క్యాంప్

కర్నూలు కల్చరల్: ఇస్కాన్ ఆధ్వర్యంలో భగీరథ కాంప్లెక్స్‌లో ఉన్న జగన్నాథ మందిరంలో రెండో విడత బక్త ప్రహ్లాద స్కూల్ సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ బాధ్యులు వైష్ణోకృప చైతన్య ప్రభు తెలిపారు. జూన్ 11వ తేదీ వరకు ఈ క్యాంప్ ఉంటుందన్నారు. చిత్రలేఖనం, చిత్రాలకు రంగులు అద్దడం, కథలు చెప్పటం, భగవద్గీత శ్లోకాలు, విలువల విద్య, మృదంగం కరతాళ విద్య, అన్నమాచార్య కీర్తనలు, నమస్కార శ్లోకాలు, కళల విద్య అంశాల్లో శిక్షణ ఇస్తామన్నారు.

దేశభక్తుడు వీరసావర్కర్

కర్నూలు (న్యూసిటీ) : దేశం కోసం జీవించిన దేశభక్తుడు వీరసావర్కర్ అని బీజేపీ నాయకుడు కగ్గోలు హరీష్‌బాబు అన్నారు. ఆదివారం వీరసావర్కర్ వాలంటీర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా వంద మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సీవీ గిరిరాజా వర్మ, గోపాలకృష్ణయ్య, రమేష్, వెంకటేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత


సందేశమిస్తున్న నరసరావుపేట శ్రీనివాస్ ప్రభు

కర్నూలు కల్చరల్: ఆధ్యాత్మిక భావాన్ని కలిగి ఉంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని నరసరావుపేట ఇస్కాన్ టెంపుల్ ప్రవచకులు శ్రీనివాస్ ప్రభు అన్నారు. ఆదివారం స్థానిక భగీరథ కాంప్లెక్స్‌లోని జగన్నాథ మందిరంలో శీల ప్రభు పాదుల ప్రేమ విందు, భగవద్గీత తరగతులు నిర్వహించారు. జగన్నాథ్, సుభద్ర, బలదేవ్‌లను ప్రత్యేకంగా అలంకరించి దర్శనం కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగవద్గీత పఠనం, శ్రవణంతో సమస్యలకు పరిష్కార మార్గాలు దొరుకుతాయన్నారు. చిన్నారులకు చదువుతో పాటు సంస్కారం, నైతిక విలువలు, కుటుంబ విలువలు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇస్కాన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్

ఆత్మరక్షణకు కరాటే అవసరం


చిన్నారికి ప్రశంసాపత్రం ప్రదానం చేస్తున్న డాక్టర్ శంకర్ శర్మ

కర్నూలు(రూరల్): ఆత్మ రక్షణకు కరాటే నేర్చుకోవడం అవసరమని ఉషా సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ శర్మ తెలిపారు. ఆదివారం నగరంలోని పెద్ద మార్కెట్ స్కూల్‌లో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్టు నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన శంకర్ శర్మ మాట్లాడుతూ..కరాటేతో ఏకాగ్రత, పట్టుదల పెరుగుతుందన్నారు. అనంతరం కలర్ బెల్టులు సాధించిన క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాసులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

యోగాతో ఒత్తిడి దూరం

కర్నూలు(రూరల్): ప్రతి రోజూ యోగా సాధన చేస్తే మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందని జిల్లా క్రీడా శాఖ సీఈఓ పీవీ రమణ తెలిపారు. ఆదివారం స్టేడియంలో నిర్వహించిన యోగా వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోజూ కనీసం 30 నిమిషాలు యోగా సాధన చేయాలన్నారు. కార్యక్రమంలో యోగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవినాష్‌శెట్టి, ఉపాధ్యక్షులు రమేష్, రాజేశ్వరి, మునిస్వామి, ప్రసన్న పాల్గొన్నారు.

శిక్షణ శిబిరాలను వినియోగించుకోండి

కర్నూలు(రూరల్) : వేసవి శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా క్రీడా శాఖ సీఈఓ పీవీ రమణ కోరారు. ఆదివారం బీక్యాంపులోని మైదానంలో నిర్వహించిన శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజారావు, లక్ష్మయ్య, పవన్, శ్రీనివాసులు, మద్దిలేటి, భాస్కర్ పాల్గొన్నారు.